
శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 288 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | శుక్రవారం 9 జనవరి 2026



## డ్రగ్స్ దందా... కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

- హెరాయిన్, మెథాంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు
- నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్ వర్క్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి
- ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టడంతో మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు



## దేశంలో 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు

- టైఫాయిడ్ జ్వరం సోకినవారిలో 7.3 లక్షల మంది ఆస్పత్రిలో చేరారు
- బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ద్వారా టైఫాయిడ్ జ్వరం వస్తుంది
- కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరుగుతున్నది
- ఒకటి నుంచి మూడు వారాల్లోగా లక్షణాలు కనిపిస్తాయి



# సురక్షిత రవాణా సేవలు అందిస్తాం

### ఆర్టీసీ మరింత బలోపేతం

### రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు. పండగ సమయంలో రవాణా వ్యవస్థ, ఆర్టీసీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం. ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, రవీంద్ర వర్మ. అమరావతి సచివాలయంలోని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డినీ ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈడిలు బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, రవీంద్ర వర్మ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి రాష్ట్ర పండగ సమయంలో రవాణా వ్యవస్థ, ఆర్టీసీ కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఈడీలు మంత్రిని ప్రత్యేకంగా కలిసి, సంస్థ ప్రస్తుత పరిస్థితులు, సేవల విస్తరణ, ప్రజలకు మెరుగైన రవాణా - మిగతా3లో

# పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్

- "అన్ని తీర ప్రాంత జిల్లాల్లో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి
- జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది
- రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది
- ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి
- ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి



**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది. క్యాబినేట్ లో అజెండా అంశాలు ముగిశా రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. "అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. - మిగతా3లో

# అమెరికా నౌకలను ముంచేస్తాం...

- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్
- ఇది సముద్రపు దొంగతనమంటూ రష్యా తీవ్ర విమర్శ
- వెనెజువెలాపై ఆంక్షల అమలులో భాగంగానే ఈ చర్య
- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా



# మహిళల శక్తి నాకు తెలుసు

- ఆన్‌లైన్‌లో పొదుపు సంఘాలకు రుణాలు: చంద్రబాబు
- పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం
- ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం వస్తుంది
- ఎక్కువ తలసరి ఆదాయం పొందేది మన తెలుగువారి కుటుంబాలే అని తెలిపిన సీఎం చంద్రబాబు
- మార్చిలో మళ్లీ డ్వాక్రా మహిళలను కలుస్తా



**గుంటూరు**

ఏడాదిలో లక్షమంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్ధవంతంగా తీర్చిదిద్ది, వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ చేయడమనే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గుంటూరులో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మార్చిలో మళ్లీ డ్వాక్రా మహిళలను కలుస్తానని, అప్పటిలోగా లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఫ్రీగా బస్సులో తిరిగే అవకాశం - మిగతా3లో



## ప్రగల్బాలతో మరోసారి నవ్వుల పాలవుతున్న పాక్!

- భారత్‌తో యుద్ధం తర్వాత పాక్ మిలిటరీ సామర్థ్యానికి గుర్తింపు వచ్చిందట
- తమ యుద్ధ విమానాలకు గిరాకీ పెరిగిందంటున్న పాక్ రక్షణ మంత్రి
- రష్యా ఇంజన్, చైనా డిజైన్.. ఇదీ పాకిస్థాన్ యుద్ధ విమానాల తయారీ సామర్థ్యం

# అమరావతిని జగన్ అడ్డుకోలేరు

- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ
- అవగాహన లేకుండా అమరావతిపై జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శ
- ఇలాగే మాట్లాడితే 11 సీట్లు కూడా సున్నా అవుతాయని హెచ్చరిక
- మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
- భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు



**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి - మిగతా3లో

# అంగరంగ వైభవంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాప్రతినిధులు, అతిరథ మహారథుల శుభాకాంక్షలతో పండుగ వాతావరణం**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు పోలవరం నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.వేదిక ప్రాంగణం మొత్తం పూల అలంకరణలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అతిరథ మహారథుల రాకతో కార్యక్రమం మరింత వైభవోపేతంగా మారింది. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకలు ప్రజల హర్షధ్వానాల మధ్య కొనసాగాయి.పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. వైద్య శిబిరాల్లో నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. రక్తదాన శిబిరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు.శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలతో మార్కెట్ యార్డ్ ఆవరణ కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సరళమైన స్వభావాన్ని మరోసారి



నిరూపించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణపై తన నిబద్ధతను చాటుతూ, పుట్టినరోజు సందర్భంగా అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అంబులెన్స్ సేవలు పోలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.అనంతరం మహిళల్లో సాంస్కృతిక స్ఫూర్తిని, సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. మహిళల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి, క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,ప్రజల ప్రేమాభిమానాలే నాకు



నిజమైన పుట్టినరోజు కానుక. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాను. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు మీ అందరి సహకారం అవసరం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఎస్టి కమిషన్ చైర్మన్ జవహర్, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ,మాజీ ఎంపీ మాగంటి బాబు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జనసేన జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ చౌటుపల్లి విక్రమ కిషోర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి నాయకులు దాకారపు కృష్ణ, కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు, మన్నిడి సాయిబాబా, పారేపల్లి రామారావు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్లు, కోటమి పార్టీలో మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజలు, కోటమ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాలు గడప దాటేలోపే చంద్రబాబు అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టేస్తాయని ధ్వజం

**ఎవరిది విధ్వంసం, ఎవరి హయాంలో పరిశ్రమలు వచ్చాయని ప్రశ్నించిన - వైయస్ జగన్**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా -:- మా హయాంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారని ప్రచారం చేశారని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. నిరంతరం మా పార్టీపైన అలాగే నా పైన మా వాళ్ల పైన బురద జల్లే కార్యక్రమాలు చేయడం తప్ప రాష్ట్రాభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ వహించలేదని వైయస్ జగన్ ధ్వజమెత్తారు. మా దురదృష్టమేంటంటే నిజాలు గడప దాటేలోపే చంద్రబాబు అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టేశాయని మా హయాంలో మాన్యుఫ్యాక్టరింగ్ గ్రోత్ యావరేజ్ రేటు సౌత్ ఇండియాలో మొదటి స్థానం దేశంలో మొదటి స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. ఐదేళ్లలో పారిశ్రామిక రంగ వృద్ధిరేటు దేశంలో 8వ స్థానం సౌత్ ఇండియాలో మొదటి స్థానంలో ఉన్నామని కానీ చంద్రబాబు మాత్రం మాపై టన్నుల కొద్దీ బురద చల్లుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఇక చంద్రబాబు హయాంలోనే పారిశ్రామిక వేత్తలు బెదిరిపోతున్నారని వైఎస్ జగన్ చెప్పారు. జిందాల్, అరబిందో, మైహోం, దాల్మియా సిమెంట్స్, షిర్డీ సాయి, భారతి సిమెంట్స్ తరలి వెళ్తున్నాయని పేర్కొన్నారు. వీళ్లకు కప్పం చెల్లించకపోతే పరిశ్రమలు నడిపే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. ఈ మధ్య కొత్త డ్రామా ఆడుతున్న చంద్రబాబు కొత్త సంవత్సర వేడుకలు విదేశాలకు వెళ్లిన చంద్రబాబు ఎక్కడకు వెళ్లారో కూడా ఎవరికీ తెలియదని పారిశ్రామిక ప్రతిపాదనల్లో దేశంలో ఏపీ నంబర్ వన్ అని కొత్త డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. వంటవాళ్లకు, డ్రైవర్లకు సూట్లు వేసి ఎంవోయిలు చేసుకున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు. 2014- 19 మధ్య ఇలాంటి కథలే విన్నామన్నారు. వాళ్ళ హయాంలో ఎన్ని పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి. మా హయాంలో ఎన్ని గ్రౌండ్ అయ్యాయో గమనిస్తే అర్థం అవుతుంది. 2014- 19 మధ్య వచ్చిన పెట్టుబడులు 50,708 కోట్లు, మరి మా ప్రభుత్వంలో 69,799 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మా హయాంలో వచ్చిన ఉద్యోగాలు 32,79,770 వచ్చాయి. ఆయన హయాంలో కేవలం 9.50 లక్షల ఉద్యోగాలు మాత్రమే. ఎంఎస్ఎంఈ సెక్టార్ లో వచ్చాయి. ఎవరిది విధ్వంసం, ఎవరి హయాంలో పరిశ్రమలు వచ్చాయని జగన్ ప్రశ్నించారు. ఇప్పటివరకు రూ. 2 వేల కోట్ల ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ పెండింగ్ లో ఉన్నాయని జగన్ పేర్కొన్నారు. ఇన్సెంటివ్స్ ఇవ్వటం కోసం భారీగా కమిషన్లు వసూలు చేస్తున్నారు. ఇలా అయితే పరిశ్రమలు ఎలా వస్తాయి. చంద్రబాబు పబ్లిసిటీ మాత్రం పీక్ లోనే ఉంటుంది. పేరుకు ఒకటి, రెండు పెద్ద కంపెనీలకు భూములు ఇస్తున్నట్లు ప్రకటిస్తారు. తన బినామీలకు కారుచౌకగా భూములు కట్టబెడతారు. విశాఖలో 2 వేల కోట్లు విలువ చేసే 14 ఎకరాల భూములు వాళ్ల బినామీ గ్రూపుకు 99 ఏళ్లకు లీజుకు ఇచ్చారు. ఇదే లులు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 519 కోట్లు ఖర్చు పెట్టి ఆక్షన్ లో పాడారు. సత్వా, కపిల్, ఏఎన్ఎస్ఆర్ సహా పలు గ్రూపులకు కూడా ఏ ఆక్షన్ లు లేకుండానే భూములు ఇచ్చేశారని జగన్ మోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎకరా 50 కోట్లు విలువ చేసే భూములు కోటిన్నరకు ఇచ్చారని జగన్ ఆరోపించారు. రహేజాకు అయితే 99 పైసలకే ఇచ్చారు.. వీళ్ల బిల్డింగులు కడితే స్క్వేర్ ఫీటుకు ఎదురు 2 వేల రూపాయలు ప్రభుత్వం వెనక్కు ఇస్తుంది.. వీటిని ఒప్పందాలు



అంటారా ఇంకేమైనా అంటారా అని ప్రశ్నించారు. ఓవైపు అప్పులు చేస్తూనే ఉంటారు.. మరోవైపు మా ప్రభుత్వంలో లక్షల కోట్లు అప్పులు తెచ్చారని అబద్ధాలు చెప్తారు.. రికార్డుల్లో ఒకటి ఉంటుంది.. ఈయన మీటింగుల్లో మాత్రం పచ్చి అబద్ధాలు చెప్తారని జగన్ మండిపడ్డారు. కాగా 2019లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే వరకు ఉన్న అప్పులు 2.49 లక్షల కోట్లు. ఇతర అన్నీ అప్పులు కలిపి 3.90 లక్షల కోట్ల అయ్యాయని జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. 2024 మార్చి వరకు 3.32 లక్షల కోట్లు అన్నీ అప్పులు కలిపి 7.21 లక్షల కోట్లు అప్పులు మాత్రమే ఉన్నాయి. మేము మా ప్రభుత్వ హయాంలో 2.70 లక్షల కోట్లు డీబీటీల రూపంలో ప్రజలకు ఇచ్చామని చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 3.02 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు. వచ్చే మూడు నెలల్లో 11 వేల కోట్లు అప్పులు తెచ్చుకోవడానికి ఆర్బీఐకి ఇండెంట్ పెట్టిన చంద్రబాబు సర్కార్ ఇన్ని అప్పులు చేసినా ప్రజలకు చేసిన మేలు కూడా లేదు. సూపర్ సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు రైతుల్ని పట్టించుకున్న పాపాన పోలేదని వైఎస్ జగన్ మండిపడ్డారు..

# రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు వ్యూహం..!

**అమరావతి రాజధాని పై మరో సారి కాకా రేపిన వైయస్ జగన్ వ్యాఖ్యలు..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా -:- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని అంశం మరోసారి చిచ్చు రేపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అసలు రాజధాని లేని చోట చంద్రబాబు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని భౌగోళికంగా అమరావతి రాజధాని నిర్మాణానికి ఏమాత్రం పనికిరాదని జగన్ పునరుద్ఘాటించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుని పరిస్థితిని సమీక్షించాలని ఆయన కోరడం గమనార్హం. రివర్ బేసిన్ (నదీ పరివాహక ప్రాంతం)లో అమరావతిని నిర్మిస్తున్నారని, నదిలో భవనాలు కట్టేందుకు ఎవరైనా అనుమతిస్తారని జగన్ ప్రశ్నించారు. "సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అవుతుంది తప్ప, అసలు రాజధాని అనే పదం రాజ్యాంగంలో ఎక్కడా లేదని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తూ నది ఒడ్డున కట్టడాలు చేపట్టడం వల్ల పర్యావరణపరంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజధానిని నిజంగా కట్టాలనుకుంటే గుంటూరు - విజయవాడ మధ్య ఉన్న ఖాళీ ప్రదేశాల్లో నిర్మిస్తే బాగుంటుందని ఆయన సూచించారు.

**అంకెల్లో అమరావతి.. ఆర్థిక భారమా..**

రాజధాని పేరుతో మొదటి విడతలో ఇప్పటికే 50 వేల ఎకరాలు తీసుకున్నారని, ఇప్పుడు రెండో విడత పేరుతో మరో 50 వేల ఎకరాలను సేకరించడం వెనుక మతలబు ఏంటని జగన్ నిలదీశారు. చంద్రబాబు ప్రభుత్వం సేకరిస్తున్న మొత్తం లక్ష ఎకరాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకే సుమారు రూ. 2 లక్షల కోట్లు అవసరమవుతాయని జగన్ విశ్లేషించారు. గతంలో 50 వేల ఎకరాల అభివృద్ధికి లక్ష కోట్లు కావాలని చంద్రబాబు చెప్పారని, ఆ నిధులు ఎప్పుడు, ఎలా వస్తాయో ఎవరికీ తెలియదని ఆయన విమర్శించారు. ఇన్ని వేల కోట్లు ఒకే ప్రాంతంపై ఖర్చు చేయడం వల్ల రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు వెనుకబడిపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**బోరుమంటున్న రైతులు.. అమలుకాని హామీలు**

భూములిచ్చిన రైతులకు గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు అమలు చేయలేదని జగన్ ఆరోపించారు. రాజధాని అభివృద్ధి చెందుతుందన్న ఆశతో



వేలాది ఎకరాలు ఇచ్చిన రైతులు నేడు ప్రభుత్వం తీరుతో బోరుమంటున్నారని పేర్కొన్నారు. ఉన్న భూములే అభివృద్ధి చేయలేని ప్రభుత్వం ఇప్పుడు అదనంగా మళ్ళీ భూసేకరణ చేపట్టడం ప్రజలను వంచించడమేనని మండిపడ్డారు. అమరావతి ప్రాంతంలో చేపట్టే భారీ నిర్మాణాలు భవిష్యత్తులో విపత్తులకు దారితీసే అవకాశం ఉందని, అందుకే అత్యున్నత న్యాయస్థానం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని జగన్ కోరారు. అమరావతి విషయంలో చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహం రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన తన విమర్శల్లో స్పష్టం చేశారు..

## 2025 ఓటరు జాబితా శుద్ధికి ఆరంభం కణేకల్లు తహశీల్దార్ ఆధ్వర్యంలో దీూాల కీలక సమావేశం

కనేకల్ మండల, రిపోర్టర్ మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కణేకల్లు తహశీల్దార్ గారి ఆధ్వర్యంలో దీూాల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో =ాx=2025 ప్రక్రియకు సంబంధించి 2002 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లను 2025 ఓటరు జాబితాలో ఉన్న ఓటర్లతో మ్యాపింగ్ చేయు విధానంపై విస్తృతంగా చర్చించారు.మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన, కచ్చితంగా పూర్తి చేయాలని తహశీల్దార్ దీూాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, అవసరమైన సూచనలు అందజేశారు. ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ బ్రహ్మయ్య, సూపర్‌వైజర్ =ాఋ విజయ్ కుమార్,జీూా రాజుతో పాటు సంబంధిత హాజరయ్యారు.

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, పుట్టినరోజు వేడుక

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం(శుభోదయం న్యూస్):



కొయ్యలగూడెం గ్రామ మార్కెట్ యార్డులో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుక ఎంతో ఘనంగా నాయకులు అధికారులు సమక్షంలో ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది గోపాలపురం ఎమ్మెల్యే జంగారెడ్డిగూడెం పట్టణ కూటమీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్, దాకారపు కృష్ణ,చేనుప్రసాద్,కూటామీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## 33 వ వార్డ్ లో సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభం

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు ఆదేశాల మేరకు 33 వార్డ్ లో సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక రంగా అకాడమీ డైరెక్టర్ మదపాటి ఆంధ్రియ 32 వ వార్డు ప్రెసిడెంట్ అడే వంశీ, 33 వ ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు, 43 వ బూతు ఇంచార్జి సంగీత వరప్రసాద్, దరియా, షేక్ కరిముల్లా,షేక్ అల్లా బక్షి తదితరులు పాల్గొన్నారు.

## నేడే తిరుమల తిరుపతి శ్రీనివాస కళ్యాణం

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, నూజివీడు కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం లో కూటమి నాయకులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీనివాస కళ్యాణం ఎంతో పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా జరుగుతుందని పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాలు ఏ పార్టీ అనే బేధం లేకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీనివాస్ కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు తీసుకెళ్లవలసినదిగా కోటమీ నాయకులు కంటాపదంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండరెడ్డి కిషోర్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి రామ్ కుమార్, చిలుకూరీ శ్రీధర్, రాజన పండు, భవిరీశెట్టి మురళి, మహంకాళి సత్యనారాయణ, పరిమి సత్తిపండు, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొని తెలియజేయడం జరిగింది కళ్యాణం జరుగు ప్రదేశం సిఎన్ఆర్ థియేటర్ పక్కన రాములమ్మ చలక జంగారెడ్డిగూడెం.

## ముఖ్యమంత్రి సహాయ నిధి

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు అత్యవసర చికిత్స కొరకు ద్వారా చిన్నగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన యల్లావుల విజయకు రూ.42,000 చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న నాయకులు, క్యాంపు కార్యాలయం ప్రతినిధులు.

# రైతు సదస్సులో జగన్ పై ద్వజమెత్తిన,ఎమ్మెల్యే కురుగొండ్ల

తిరుపతి జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్ (శుభోదయం న్యూస్):

700 కోట్ల తో, పాసు పుస్తకాలపై,జగన్ బొమ్మలు వేసుకోవడంపై మండిపాటు రెవిన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు: కురుగొండ్ల రామకృష్ణ. తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం సంగవరం గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో గురువారం నాడు వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కోరుకొండ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకాల కోసం గత ప్రభుత్వం లో, 700 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, జగన్ తన బొమ్మను వేసుకొని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడని మండిపడ్డారు. అంతేకాకుండా రైతులకు భరోసా కల్పించాల్సిన పాసు పుస్తకాలు రాజకీయ ప్రచార సాధనంగా మార్చారని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల భూములు వారి హక్కులకు సంబంధించిన పత్రాలపై ఒక వ్యక్తి బొమ్మను ముద్రించటం అనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఇది రైతుల ఆస్తులను రాజకీయ స్వార్థానికి వాడుకున్నట్లేనని ఆయన విమర్శించారు కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత





పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం రెవెన్యూ భూ సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని ఆయన తెలిపారు, గతంలో చిన్న చిన్న భూ సమస్యలకైనా, జిల్లాస్థాయి అధికారుల చుట్టూ రైతులు తిరగాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు ఆ వ్యవస్థను పూర్తిగా మార్చడం జరిగిందని అన్నారు. ఇకపై రెవెన్యూ సంబంధిత భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా తాసిల్దారులకు పూర్తి అధికారాలను వదలాయించడం జరిగిందని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల భూములకు సంబంధించిన వివాదాలు పాస్ పుస్తకాల్లో తప్పులు హక్కుల మార్పిడి వంటి అంశాలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతుల హక్కులను కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ ప్రచారాలకు రైతు ఆస్తులను వాడుకొనే, సంస్కృతికి స్వస్తి పలికినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, నీటి సంఘం నాయకులు,కార్యకర్తలు, స్థానిక నాయకులు, తాసిల్దార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవులు అకాలమరణం బాధాకరం.. మాజీ ఎమ్మెల్యే కదిరి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పి సి పల్లి మండలం లోని చిన్నవరిమడుగు గ్రామానికి చెందిన వీరపునేని చెన్నకేశవులు అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. చెన్నకేశవులు గురువారం హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ఘనంగా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్):



సైదాపురం గ్రామంలో గురువారం రోజు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను సైదాపురం సర్పంచ్ వెందోటి శారదమ్మ వైస్ సర్పంచ్ శివకుమార్ మరియు మాజీ సర్పంచ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఈశ్వరయ్య ఆర్ఎంపీ డాక్టర్ కోలా రమేష్ ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో వెందోటి శారదమ్మ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లి మెడికల్ కాలేజీకి 100 సీట్లు సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్‌కు ఎమ్మెల్యే యరపతినేని కృతజ్ఞతలు

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్):

బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలకు 100 సీట్లు, అడ్మిషన్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపిన గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు. గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల సమీపంలోని బ్రాహ్మణపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలకు ఈ విద్యా సంవత్సరం (2026-27) లోనే 100 మెడికల్ సీట్లు కేటాయింపు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం 195 కోట్లు మంజూరు చెయ్యగా, గత వైసిపి ప్రభుత్వం పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణం కొరకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చెయ్యలేదు, పనులు నత్త నడక కొనసాగాయి. ఎన్నికల ముందు, నిర్మాణాలు పూర్తికాకముందే ఆర్భాటంగా అప్పటి వైసీపీ నేతలు ప్రారంభించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక, ఏడాదిన్నర పాలనలో మెడికల్ కళాశాల నిర్మాణంపై అధికారులతో కలిసి పలు సమీక్షలు చేసి, మెడికల్ కళాశాలను సందర్శించి పనులు వేగవంతం చెయ్యాలని అధికారులకు సూచించడం జరిగింది. జాతీయ వైద్య మండలి సిఫారసు మేరకు ఈ విద్యా సంవత్సరం (2026-27) లోనే బ్రాహ్మణపల్లి మెడికల్ కళాశాలకు 100 మెడికల్ సీట్లు, అడ్మిషన్లు కేటాయింపు జరిగేందుకు కృషి చేసిన




ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## ప్రజలకు ఇష్టం లేని సేకరణ





నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్):

సైదాపురం గ్రామంలోని గద్దల తిప్ప వద్ద గురువారం రోజున గూడూరు మైనింగ్ అండ్ మినరల్ అప్లై వారు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినారు ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు ఎమ్మార్వో సుభద్ర రెవెన్యూ సిబ్బంది హాజరు కాగా ఈ మైనింగ్ లీజుకు ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకతను చుపినారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్.కె చాంద్ కాసిం మాట్లాడుతూ ఈ మైనికి దరిదాపులో జగనన్న కాలనీ ఎస్సీ కాలనీలు రామనరాగపురం గ్రామం మరియు దరిదాపులో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టుపక్కల రహదారులు ఈ ప్రాంతంలో పశువులు మేకలు గొర్రెలు మేపుకుంటూ జీవన సాగిస్తున్న అనేకమంది నిరుపేదలు తో ఈ ప్రాంతం ముడిపడి ఉన్నది. ఇక్కడ మైనింగ్ లీజిస్తే ప్రజలతో పాటు ఈ ప్రాంతాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఈ మైనింగ్ లీజును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ప్రజల అభిప్రాయాన్ని తిరస్కరిస్తే తిరుగుబాటును ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేస్తున్నాము అని ప్రజల తరఫున మాట్లాడడం జరిగినది.

## మహిళా ఆర్థిక అభివృద్ధి సాధికారతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి మహిళల ఆర్థికాభివృద్ధి సాధికారతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని,చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలంలో నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాలయం వద్ద గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఉదయం జరిగిన లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొన్ని లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించేలా నియోజకవర్గంలో 800 యూనిట్లు మంజూరు చేసి ఆసక్తి కలిగిన మహిళలకు అందించటం జరిగిందని అన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి మరియు సాధికారతకు అండగా నిలుస్తుందని అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఉచిత బస్సు ప్రయాణం అందించడంతోపాటు తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ కూడా డబ్బును నేరుగా వారి తల్లి అకౌంట్ కు జమ చేయడం జరిగిందని తెలిపారు. 2045 సంవత్సరం నాటికీ ఆంధ్రప్రదేశ్ స్వర్ణద్రప్రదేశ్ చేయటమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి



చేస్తున్నారు. 175 నియోజకవర్గంలో నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక కార్యాలయం ఏర్పాటు చేసి, నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళాలు ఇస్తున్న అవకాశలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం అధ్యక్షులు చింతం,విష్ణు, టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు, యర్రంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి,డీపీఎం ఎల్ హె హెచ్ కే, పార్థసారథి డీపీఎం యఫ్ పి ఓ పూర్ణ చంద్రరావు, సహా పలువురు సొసైటీల చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జిలు,కూటమి నాయకులు, లబ్ధిదారులు,అధికారులు పాల్గొన్నారు.

## దౌర్జన్యం చేశాడని రైల్వే టి.టి.ఈ ఫిర్యాదు

బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బిలాస్పూర్ నుండి తిరుపతి వెళుతున్న 17481 నెంబర్ గల ఎక్స్ప్రెస్ రైలులో బిట్రగుంట కావలి రైల్వే స్టేషన్ల మధ్య ప్రయాణం చేస్తున్న నెల్లూరుకు చెందిన సయ్యద్ నజీబ్ అహ్మద్ బుధవారం విధినిర్వహణలో ఉన్న తనపై దౌర్జన్యం చేసి విధులకు ఆటంకం కలిగించాడని రైల్వే టి.టి.ఈ ఆశిష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుగురువారం కావలి జి.ఆర్.పి.ఎస్.ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరుకు చెందిన వ్యక్తి జనరల్ టికెట్ తీసుకుని రిజర్వేషన్ బోగీలో ప్రయాణం చేస్తుండగా కావలి బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య టి.టి.ఈ గుర్తించి పక్క బోగీలోనికి వెళ్ళమని చెప్పడంతో సదరువ్యక్తి టి.టి.ఈ పై దౌర్జన్యానికి దిగాడని, సదరు విషయమై టిటిఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో ముంపుకు గురి అవుతున్న గ్రామాల్లో స్ట్రక్చర్ విలువల సంబంధించి ధ్రువపత్రాలు ఇవ్వాలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా, పోలవరం ప్రాజెక్టు నిమిత్తం ఏలూరు జిల్లాలో కుక్కునూర్, వేలేరుపాడు మండలలో ముంపుకు గురి అవుతున్న గ్రామాలలో స్ట్రక్చర్ విలువలకు సంబంధించి ఇంకనూ దృవపత్రలు ఇవ్వని వారు వారి వివరాలను ఈనెల 10వ తేదీలోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు భూసేకరణ అధికారి, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు జిల్లా వారి ఎదుట హాజరు కావాలని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఆర్.ఎమ్.సి. యూనిట్ -2 ఇంచార్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) ఎం. ముక్కంటి ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిమిత్తం ఏలూరు జిల్లాలో కుక్కునూర్, వేలేరుపాడు మండలలో ముంపుకు గురి అవుతున్న గ్రామాలలో స్ట్రక్చర్ విలువలకు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్ 2, ఏలూరు భూసేకరణ చేయడం జరిగిందని, . మరియు సదరు స్ట్రక్చర్ విలువలకు సంబంధించిన నష్టపరిహారంను అవార్డులో పేర్కొనబడిన పేర్లలో ఉన్న భూయజమానులు చెల్లించడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఇంకనూ దృవపత్రలు ఇవ్వని వారి వివరములు (ఆధార్ కార్డు, ఇంటి పన్ను, బ్యాంక్ అకౌంటు మొదటి పేజీ, డెత్ సర్టిఫికేట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్, నోటరీ అఫిడవిట్, స్ట్రక్చర్ ఆధారాలు మొదలైనవి) నోటీసు నందు పొందపరిచి ఈనెల 10వ తేదీ లోగా, శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు భూసేకరణ అధికారి, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు జిల్లా వారి ఎదుట హాజరు కావలసినదిగా ముక్కంటి కోరారు. నిర్ధిష్ట గడువు లోపల హాజరు కాని యెడల, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 77(2) ప్రకారం ఆథారిటీకి జమ చేయటం జరుగుతుందని మరియు ఇందుకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించబడవన్నారు. సదరు నోటీసులను తహశీల్దార్, కుక్కునూర్, వేలేర్పాడు , ఎంపీడీఓ కుక్కునూర్, వేలేర్పాడు మరియు పంచాయతీ కార్యాలయములో సదరు నోటీసులు ది.03.01.2025 ప్రచురణ చేయటమైనదన్నారు. వేలేర్పాడు మండలంలో 145 మరియు కుక్కునూర్ మండలంలో 46 వెరశి మొత్తం 191 అవార్డ్ దార్లు వారి యొక్క వివరములు ఇవ్వవలసి ఉన్నదని ముక్కంటి తెలియజేసారు.

## ఐఏఎస్ అధికారులపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు.. బ్యూరోక్రసీలో తీవ్ర ప్రకంపనలు..

**ప్రభుత్వం తమకు అండగా నిలబడకపోవడంపై అసహనం..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ (శుభోదయం న్యూస్) :-



అన్నమయ్య జిల్లా -:- ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఐఏఎస్ అధికారులు, అధికార కూటమి నేతల మధ్య రాజుకున్న వివాదం ఇప్పుడు ముదురుతోంది. టీడీపీ నేత, సీడాక్ ఛైర్మన్ దీపక్ రెడ్డి ఐఏఎస్ అధికారులపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు బ్యూరోక్రసీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఐఏఎస్ అధికారులు రహస్యంగా సమావేశమై, ప్రభుత్వం తమకు అండగా నిలబడకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ సంచలన నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

**ఏపీలో ఐఏఎస్ అధికారుల సైలెంట్ రివోల్ట్..**

ఆంధ్రప్రదేశ్ పాలనా వ్యవస్థలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. ఇటీవల టీడీపీ నేత దీపక్ రెడ్డి ఐఏఎస్ అధికారులను ఉద్దేశించి వ్యవస్థకు పట్టిన దరిద్రం, గ్రహణం అని వ్యాఖ్యానించడమే కాకుండా, ఒక అధికారి తన కుమార్తె పెళ్లికి రూ. 1000 కోట్లు కట్నం ఇస్తానని అన్నారంటూ చేసిన ఆరోపణలు ఐఏఎస్ వర్గాలను తీవ్ర అసహనానికి గురి చేశాయి. ఈ వ్యాఖ్యలపై ప్రభుత్వం నుండి కనీస ఖండన లేకపోవడం, తమ పక్షాన ఎవరూ నిలబడకపోవడంతో ఐఏఎస్ అధికారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

**సీనియర్ ఐఏఎస్ రహస్య సమావేశం..**

కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఒక రహస్య సమావేశాన్ని నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది. మీడియా డిస్కషన్లలో తమను దొంగలుగా చిత్రీకరిస్తున్నా ప్రభుత్వం మౌనం వహించడంపై వారు చర్చించారు. రాజకీయ నాయకులు చేసే పనులకు ఐఏఎస్ అధికారులు బలిపశువులవుతున్నారు. కానీ విమర్శలు వచ్చినప్పుడు మాత్రం ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదు అనే అభిప్రాయం ఐఏఎస్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి వారు ఒక వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**పనితీరులో మార్పు..**

ఇకపై ఏ ఫైల్ వచ్చినా దానిని గుడ్డిగా సంతకం చేయకూడదని, ముఖ్యంగా వివాదాస్పదమైన లేదా ఆర్థికపరమైన లావాదేవీలకు సంబంధించిన ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఐఏఎస్ అధికారులు తీర్మానించుకున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఫైల్పై అనుమానం ఉంటే లేదా అది నిబంధనలకు విరుద్ధంగా అనిపిస్తే నేరుగా ఆమోదించకుండా విల్ చెక్ అని రాసి పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనివల్ల ఆ ఫైల్ ప్రక్రియ నిలిచిపోవడమే కాకుండా, భవిష్యత్తులో ఏదైనా విచారణ జరిగితే తమకు రక్షణగా ఉంటుందని వారు భావిస్తున్నారు ప్రభుత్వం మరియు బ్యూరోక్రసీ మధ్య ఏర్పడిన ఈ అగాధం సత్వరమే పూడకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‘, ప్రజా పాలన కు విఘాతం కలిగే ప్రమాదముంది..

# క్రీడలతో ఒత్తిడి అధిగమించవచ్చు: ఎమ్మెల్యే రామకృష్ణ స్వయంగా బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన కురుగొండ్ల

**తిరుపతి జిల్లా, దక్కిలి మండలం,**
**స్టేట్ బ్యూరో కృష్ణ మోహన్(శుభోదయం న్యూస్):**

క్రీడలతో దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించవచ్చని, ఉమ్మడి నెల్లూరు జిల్లా, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గురువారం విలేకరుల సమావేశంలో అన్నారు. దక్కిలి మండలం మోపూరు క్రాస్‌రోడ్డు వద్ద పీవీఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం యువత క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. దివంగత నేత పోలంరెడ్డిని పార్టీ దైవంతో సమానంగా చూసే గొప్ప వ్యక్తిగా కొనియాడారు. ఆయన లేని లోటును పార్టీ ఎవరూ తీర్చలేరన్నారు. అందుకే ఆయనపై ఎప్పటికీ తనకు ప్రత్యేక గౌరవం ఉంటుందని పేర్కొన్నారు.తాను మొదటి నుంచి ఒకే పార్టీని నమ్ముకొని పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయగా మూడు సార్లు వెంకటగిరి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందానని గుర్తు చేశారు. తన శరీరంలో ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.2004లో



టీడీపీ టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేసినప్పటికీ అప్పట్లో టికెట్ దక్కలేదన్నారు. అయితే ఆ సమయంలో కుంగిపోకుండా పట్టుదలతో ముందుకు సాగడం వల్లే విజయాన్ని సాధించగలిగానని యువతకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరు లో పోలీసుల కార్డన్ సెర్చ్






**సరైన ధృవపత్రాలు లేని వాహనాలు సీజ్**
**ప్రజల భద్రత,నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ : డిఎస్పీ గీతా కుమారి**

**తిరుపతి జిల్లా, దక్కిలి మండలం,**
**స్టేట్ బ్యూరో కృష్ణ మోహన్(శుభోదయం న్యూస్):**

నెల్లూరు జిల్లా గూడూరు ఒకటవ పట్టణ పరిధిలోని అరుంధతి వాడలో గురువారం నాడు పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ గీతా కుమారి,మరియు టౌన్ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది.తెల్లవారుజాము నుంచి అరుంధతి వాడలో ప్రజలును బయటకు వెళ్లనివ్వకుండా పోలీసులు నిఘా పెట్టారు. కాలనీలో సుమారు 600 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ గీతా కుమారి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు. వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా అరుంధతి వాడలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, మత్తు పదార్థాలు విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు. పట్టణంలో శాంతిభద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో తరచూ ఇటువంటి తనిఖీలు జరుగుతాయని ఆమె వెల్లడించారు. రౌడీ షీటర్లు, ముఠాల కార్యకలాపాలను అణచివేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులోనూ ఈ తరహా ఆకస్మిక తనిఖీలు మరిన్ని కొనసాగుతాయని డీఎస్పీ గీతా కుమారి తెలిపారు.ఈ తనిఖీలో టూ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, వన్ టౌన్ ఎస్సై మనోజ్ కుమార్,, శిరీష,రూరల్ ఎస్సై తిరుపతయ్య, చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి ముగ్గుల పోటీకి ఆహ్వానం

**రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):**



రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతోంది.రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 13వ తేదీ మంగళవారం పోటీలు నిర్వహిస్తున్నారు.ఇందులో పాల్గొన దలచినవారు తమ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఐసిడిఎస్ కార్యాలయంలో.ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నమోదు చేసుకోవాలి. అభ్యర్థులు తమ పేరు, భర్త లేదా తండ్రి పేరు ఇంటి చిరునామాతో పాటు ఫోన్ నెంబర్ ను తప్పక కనపరచవలయును. 13వ తేదీ ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. రెండు గంటలపాటు కొనసాగే పోటీలలో 5ఐ5 అడుగుల కొలతల్లో ముగ్గులు వేయాల్సి ఉంటుంది. విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.20,000/-, రెండవ బహుమతి రూ.15,000/-, మూడవ బహుమతి రూ. 10,000/- లుగా ప్రకటించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు





**త్రిపురాంతకం మండల,**
**రిపోర్టర్ గుత్తా మూర్తేయ్య(శుభోదయం న్యూస్):**

తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయం చెక్కులను అందచేసిన దామచర్ల జనార్దన్ రావు ఈ సందర్భముగా ఒంగోలు శాసన సభ్యులు మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిల లో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, అందులో భాగంగా త్రిపురాంతకం మండలం ఎండువారిపాలెం గ్రామానికి చెందిన కిలారు వెంకట విగ్నవి 40013 రూపాయల త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామానికి చెందిన బుచిరెడ్డి పిచ్చమ్మ కు 62446 రూపాయలు, గణపవరం గ్రామానికి చెందిన గుంటక వెంకటేశ్వర రెడ్డి కి 72254 రూపాయల ఆర్థిక సహాయంను చెక్కు రూపంలో పంపిణి చేశారు.

## ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**

ఏలూరు జిల్లా చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గురువారం స్థానిక సీవిఏపీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు ఈ వేదిక ద్వారా అనేకమంది తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు ప్రతి శుక్రవారం సివిఏపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిరంతరయంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారుప్రజలు సమస్యలను నిర్భయంగా తమ దృష్టికి తేవడం ద్వారాతాను అధికారులతో చర్చించి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలియజేశారు



## సమాచార హక్కు చట్టం 2005 నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు సస్పెండ్ తప్పవన్న అయ్యంకి సురేష్ బాబు

**రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):**



మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాయలసీమ రీజనల్ చైర్మన్ బొమ్మిశెట్టి వెంకట రమణ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో“ ముఖ్య అతిథిగా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ పాలనలో పారదర్శకత అధికారులలో జవాబుదారితనం సమాచార హక్కు చట్టం 2005 ద్వారా వస్తుందని, సమాచార హక్కు చట్టం ప్రకారం దాఖలైన అర్జీలకు నిర్ణీత వ్యవధిలో స్పందించని చట్ట ప్రకారం విచారణ నిర్వహించని అధికారులు కమీషన్ ముందు చట్ట విరుద్ధమైన దోషులుగా, కమీషన్ విదించు జరిమానాలు వ్యక్తిగత ధనంతో అర్జీ దారునికి చెల్లించడం, అట్టి షోకాజ్, జరిమానాలు సర్వీస్ రికార్డులో నమోదు అవ్వడమే కాక, అర్జీ దారులు అధికారి విధినిర్వహణలో నిర్లక్ష్యము, ఉద్దేశ పూర్తిగా నిర్లక్ష్యము వహించిరని, లేక అవినీతికి పాల్పడి నారనే అంశాలపై ఫిర్యాదు చేస్తే అధికారుల పై సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని అయ్యంకి అన్నారు, ఈ కార్యక్రమంలో“ షేక్ గౌస్, శంకర్ అప్పా, ఈశ్వర్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, కృష్ణా రెడ్డి, తిమ్మ రాజులు, స్థానికులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాన్నగారి స్మృతికి సేవామార్గం చేస్తున్న అనూష కి ఘన సత్కారం

**రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్**
**బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):**



రాయదుర్గం పట్టణానికి చెందిన అనూష నాన్న గుర్తుగా శ్రీరామ్ ఫౌండేషన్ను స్థాపించి నిరంతరం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సహాయం వంటి రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను గుర్తించి కళ్యాణదుర్గం పట్టణంలో వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ రామాలింగప్ప, ఈశ్వర్ , రమేష్ ఉపాధ్యాయ, మరియు ఉపాధ్యేతర బృందం ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యాసంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, స్వార్థం లేని సేవాభావంతో అనూష చేస్తున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ప్రేరణగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా యువత సేవా రంగంలో ముందుకు రావాలన్న ఆలోచనకు శ్రీరామ్ ఫౌండేషన్ కార్యకలాపాలు దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు సత్కార కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని అనూష సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ, నాన్నగారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తానని తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగులో ఉత్తమ ప్రతిభ 130వ బూత్ కన్వీనర్ అల్తాఫ్‌కు అవార్డు

**కనేకల్ మండల, రిపోర్టర్ మాల్యం**
**కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):**




కనేకల్ మండలంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా 130వ బూత్ కన్వీనర్ అల్తాఫ్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. రాయదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అల్తాఫ్‌కు అవార్డును ప్రదానం చేశారు.తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి 100 శాతం విజయవంతంగా అమలు చేసినందుకు అల్తాఫ్‌ను ఉత్తమ బూత్ కన్వీనర్‌గా ఎంపిక చేశారు. పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేస్తూ, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించినందుకు ఈ గౌరవం దక్కిందని పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు లభించడం ఎంతో ఆనందంగా ఉందని, దీనికి సహకరించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అలాగే కనేకల్ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అనాథ మృతి దేహానికి అంతిక్రియలు అవర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్
(శుభోదయం న్యూస్):

శ్రీకాకుళం జిల్లా జలుమూరి మండలంలో ఒక అనాథ వలస కూలీ దుర్మరణం చోటుచేసుకుంది. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో వలస కూలీగా పనులు చేస్తూ జీవనోపాధి సాగిస్తున్న ఆ శ్రామిక జీవి ఇటీవల తీవ్రమైన అనారోగ్యంతో మృతిచెందాడు. సమీప బంధువులు ఎవరూ లేని కారణంగా గ్రామస్థులు ఈ విషయాన్ని పోలీసులు దృష్టికి తీసుకెళ్లారు.మృతుడి విషయమై సమాచారం అందుకున్న జలుమూరు సీఐ ఎం. శ్రీనివాస్ తక్షణమే స్పందించి, పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ ఎం. రమణ సహకారంతో మృతదేహాన్ని విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కు తరలించేలా చర్యలు చేపట్టారు. అక్కడ పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం, అవర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. అవర్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పిల్లి గోవిందరాజు కు అధికారుల ద్వారా సమాచారం అందించగా, సంస్థ తరఫున ఉచిత అంబులెన్స్‌ను పంపించి మృతదేహాన్ని చావుల మదుము స్మశానవాటిక కు తరలించారు. బంధువులు లేకపోవడంతో ఆ సంస్థ సభ్యులు సొంత నిధులతో ముందుకొచ్చి, పోలీసుల సమక్షంలో అంత్యక్రియలకు సంబంధించిన అవసరమైన ఏర్పాట్లు చేశారు. చావులమదుము స్మశానవాటికలో స్థానిక ఆచారాలకు అనుగుణంగా సంప్రదాయబద్ధంగా మృతుడికి తుది వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అవర్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, జలుమూరు పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని సామాజిక బాధ్యతను ప్రతిబింబించే విధంగా సేవా స్ఫూర్తి ప్రదర్శించారు. బంధువులెవరూ లేని సమయంలో కూడా మానవత్వంతో ముందుకొచ్చి చివరి సంస్కారాలు నిర్వహించిన పోలీసులూ, స్వచ్ఛంద సేవకులూ ఆదర్శమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి



సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకార భావన ను పెంపొందిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

## “స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో శబరిమల యాత్రకు కనేకల్ స్వాముల పయనం”

కనేకల్ మండల,
రిపోర్టర్ మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):



కనేకల్ పట్టణంలోని శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు గట్ట వద్ద వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచే స్వాములు అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు పెద్ద స్వామి చేతుల మీదుగా చిన్న స్వాములకు ఇరుముడి కట్టారు.“స్వామియే శరణమయ్యప్ప” నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం భక్తులు శబరిమలై దర్శనానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ప్రకాశ్ స్వామి, నాగప్ప స్వామి, తిమ్మప్ప స్వామి, అంజలి మళ్లీ స్వామితో పాటు పలువురు స్వాములు పాల్గొని శబరిమల యాత్రకు బయలుదేరారు.

## బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వరకు నాలుగు కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వరకు సుమారు రూ.4 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్డును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బుట్టాయిగూడెంజంగారెడ్డిగూడెం రహదారి నిర్మాణంతో ప్రజల ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని, వ్యాపార మరియు వ్యవసాయ రవాణాకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, కరాటం ఉమా, కరాటం రెడ్డిబాబు, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్
(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా కోర్టులో బాంబు ఉందని గుర్తు తెలియని వ్యక్తి కోర్టు ఏవో కు మెయిల్ ద్వారా బెదిరింపులు పంపించాడు ఈ ఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ రెండు బాంబు స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి జిల్లా కోర్టులో తనిఖీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి కోర్టులో ఉన్న న్యాయమూర్తులను కోర్టుకు వచ్చిన వారిని బయటకు సురక్షితంగా తరలించే ప్రయత్నంలో పోలీసు యంత్రాంగం నిమగ్నమయ్యారు

## వీరపనేని కేశవులకు సంతాపం తెలిపిన రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు.

పామూరు మండల,
రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గం పి. సి.పల్లి మండలాలకి చెందిన టిడిపి నాయకులు వీరపనేని కేశవులు తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వీరపనేని కేశవులు మరణం టిడిపికి తీరని లోటు నెలకొన్నది టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు.

## ఉదారత చాటుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి వైసీపీ కార్యాలయ హౌస్ కీపింగ్ సిబ్బందికి 11వేలు ఆర్థిక సాయం

విశాఖ జిల్లా, ప్రతినిధి - రవికుమార్
(శుభోదయం న్యూస్):



విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయ హౌస్ కీపింగ్ సిబ్బందికి పండుగ ఖర్చులకు గానూ 11 వేలు అందజేసి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తన ఉదారత మరోసారి చాటుకున్నారు. దక్షిణ పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్న కుమార్, స్వర్ణలత లకు సొంత నిధులతో సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలు పెద్ద పండగ అయినా సంక్రాంతి అందరి ఇంట వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో వైసిపి కుటుంబంలో భాగస్వాములైన హౌస్ కీపింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలు కూడా ఎంతో కీలకమన్నారు. పార్టీ శ్రేణులకు, కార్యాలయానికి అవసరమైన వసతులు కల్పిస్తూ శుభ్రం చేసే కార్మికులు మంచి చెడ్డలు చూడటం తమ బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు అధ్యక్షతన విశాఖలో సంక్రాంతి సంబరాలు ప్రతి వైసిపి కుటుంబ సభ్యుడుతో పాటు మనకోసం పనిచేసే సిబ్బంది కూడా సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లండ రమణ, అరుగుల రాజు చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మండల స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనండి బహుమతులు గెలుచుకోండి

రాయపాటి మురళీమోహన్
పాములపాడు, మండల,
రిపోర్టర్ - జి.సాయి కృష్ణ (శుభోదయం న్యూస్):



మండల కేంద్రమైన పాములపాడులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా మండల కేంద్రమైన పాములపాడులోనీ, శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణంలో ఈనెల-13వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు పట్టు చీరలు, చీరలు బహుమతులుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే ప్రతి మహిళలకు “గిఫ్ట్ బహుమతులు“ అందజేస్తామని తెలిపారు. కావున ఈ పోటీలలో పాల్గొనే మహిళలు తమ పేర్లను 8686672818 నెంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు

పాములపాడు, మండల
రిపోర్టర్ - జి.సాయి కృష్ణ
(శుభోదయం న్యూస్):



మండల కేంద్రమైన జూపాడు బంగ్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు మాట్లాడుతూ విద్యాలయంలో తాజా కూరగాయలు వండి కూరలు చేయాలని అలాగే సన్నబియ్యాన్ని సంగటి కాకుండా పొడిపొడిగా ఉండి విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆయన అన్నారు మెనూ ప్రకారం పిల్లలకు వండి పెట్టాలని ఆయన అన్నారు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని విద్యాలయంలో పనిచేసే ప్రిన్సిపల్ పర్యవేక్షణ ముఖ్యమని ఆయన అన్నారు.లేనిపక్షంలో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఏవైనా లోపాలు జరిగి తే ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మికసంఘం పిలుపులో భాగంగా ఈరోజు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ని వారి క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం సమర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని దీనిపై రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆయన స్థానిక శాసనసభ్యులకు తెలియపరిచారు కొత్త పథకం వల్ల ఉపాధి కూలీలకు ఎటువంటి ప్రయోజనం లేదని గతంలో కేంద్రం 90% రాష్ట్రం 10% నిధులు ఇచ్చేవారని ఇప్పుడు దారిని మార్చి కేంద్రం 60% రాష్ట్రం 40% అనే మార్పు చేశారని దీనివలన రాష్ట్రాల మీద అదనపు భారం పడుతుందని దీనితో ఈ పథకం నీరు కారే విధంగా ఉందని వామపక్ష పార్టీలు పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం మరొక్కసారి గాంధీని హత్య చేయడమేనని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏదైతే తీర్మానం చేశారో ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని మన రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇస్తరాకులు వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మికులు ముళ్ళపూడి కృష్ణ తాడిగడప మాణిక్యాలరావు మోర్తా అమ్ములు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు సహాయ కార్యదర్శి దొంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వాహనాము నడిపేటప్పుడు సెల్ఫోన్ వాడటం అత్యంత ప్రమాదకరం

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):



జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి అయిన వై విశ్వనాథ రెడ్డి మరియు గుమ్మగట్ట ఎస్ ఐ చిన్నరాయుడు చే గుమ్మగట్ట జెడ్ పి హైస్కూల్ దగ్గర ఆటో , ట్రాక్టర్లు మరియు ద్విచక్రవాహనాదారులతో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో దాదాపుగా 50 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీఎx మాట్లాడుతూ ముఖ్యంగా గుమ్మగట్ట పరిసరప్రాంతాలలో ఆటోలు సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తున్నారు, రాత్రి పూట లైట్లు లేకుండా , లైసెన్సులు లేకుండా మద్యము సేవించి వాహనములు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేసారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన జరిగే ప్రమాదాల వివరాలు, ప్రమాదాలు జరుగుతున్న విధానాలు, మద్యం సేవించి ప్రమాదాలు చేయటం వలన పడే జైలు శిక్షల గురించి కక్షున్నంగా తెలియజేసారు. డ్రైవింగ్ లో సెల్ ఫోను వాడకం, యువత అతివేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజెయడం జరిగింది. గత సంవత్సరము గుమ్మగట్ట లో జరిగిన స్కూలుబుస్సు ప్రమాదం గురించి మాట్లాడుతూ , బస్సు డ్రైవరు సెల్ ఫోను మాట్లాడుతూ బండిని నడపడమూ వలన వాహనము కంట్రోల్ తప్పి పల్టీలు కొట్టిందని, దాని వల్ల కొంతమంది స్కూలు పిల్లలు గాయపడ్డారని తెలియజేసారు కావున వాహనాము నడిపేటప్పుడు సెల్ఫోన్ వాడటం అత్యంత ప్రమాదకరమని తెలియజేసారు.ఈ సమావేశంలో పాల్గొన్న గుమ్మగట్ట ఎస్ ఐ చిన్నరాయుడు మాట్లాడుతూ రోడ్లమీద ధాన్యాన్ని ఆరబోయటం వలన వాహనాలు ఆ ధాన్యాన్ని దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇది తీవ్రంగా ఖండించవలసిన విషయమని తెలియజేసారు.

# కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని ఎంపీ ని కోరిన కోకో రైతులు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



కోకో పంట పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. విదేశీ కోకో దిగుమతులపై దిగుమతి సుంకాలు పెంచాలి. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కోకో రైతులు వినతి. కోకో రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. కోకో రైతులకు ఎంపీ హామీ. ఏలూరు కోకో గింజలకు ధర పాలసీ ప్రకటించాలని, అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర నిర్ణయించి కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చర్యలు చేపట్టాలని, కోకో గింజలు కోకో ఉత్పత్తులపై దిగుమతి సుంకం పెంచి దేశీయంగా రైతులకు ధర పెరిగేలా చర్యలు చేపట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టేలా వారి దిష్టికి కోకో రైతుల సమస్యలు తీసుకువెళ్లాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కు కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. గురువారం ఎంపీ నివాసం వద్ద కోకో రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ప్రతినిధి బృందంతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చలు జరిపారు. కోకో రైతుల సమస్యలపై ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, పానుగంటి అచ్యుతరామయ్య, గుది బండి వీరారెడ్డి, కోనేరు సతీష్ బాబు, ఆలపాటి శ్రీనివాసరావు మాట్లాడారు. కోకో రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కంపెనీలు సిండికేట్ గా మారి ధరలు తగ్గించి వేసి రైతులను మోసగిస్తున్నాయని చెప్పారు. మన దేశ అవసరాలకు కావలసిన కోకో గింజలు 20% మాత్రమే దేశంలో ఉత్పత్తి జరుగుతున్నదని, 80% కోకో గింజలు,కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుంటున్నామని వివరించారు విదేశీ కోకో దిగుమతులపై దిగుమతి సుంకాలు నామమాత్రంగా ఉండడం వలన విదేశీ కోకో ఉత్పత్తులను దిగుమతులు చేసుకుని దేశీయంగా రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించడం లేదని చెప్పారు. విదేశీ కోకో దిగుమతులపై దిగుమతి సుంకాల పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయిస్తున్న విధంగా కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ధర పాలసీ లేకపోవడంతో కంపెనీల ఇస్టా రాజ్యంగా మారిందని చెప్పారు. కోకో గింజలకు కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా మోసం చేసిన ఫలితంగా రూ.500 కోట్లు రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రూ.50 ప్రోత్సాహం అందించి కిలో కోకో గింజలకు రూ.500 ధర కల్పించారని లేకపోతే కోకో రైతులు మరింతగా నష్టపోయేవారని చెప్పారు. ఈ సంవత్సరం ఈ నెల నుండి సీజన్ ప్రారంభమైందని ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ లో కోకో గింజలకు రూ.550లకు పైగా ధర ఉండగా కంపెనీలు రూ.350లకు కొనుగోలు ప్రారంభించి గత రెండు రోజుల నుండి రూ.400 లకు రైతుల ఆందోళనతో పెంచారని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధర రైతులకు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. దేశంలోనే ఏలూరు జిల్లాలో అత్యధిక కోకో పంట విస్తీర్ణం ఉన్నదని, కేంద్ర కోకో పరిశోధనా కేంద్రాన్ని, రాష్ట్రంలో కోకో బోర్డును ఏర్పాటు చేయాలని ఫలితంగా కోకో రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోకో రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కోకో గింజల ధర ఫార్ములా కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.

# "పోక్సో చట్టంపై వర్క్ షాప్ "

రాయదుర్గం, నియోజకవర్గం రిపోర్టర్ - బసవరాజు శాస్త్రి (శుభోదయం న్యూస్):



కే.టి.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఫోక్సో చట్టంపై ఒకరోజు వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగింది. దీనికి రిసోర్స్ పర్సన్స్ గా రాయదుర్గం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు పట్టణానికి చెందిన న్యాయవాది రమ్యశ్రీ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ అమ్మాయిల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు మొదలైన ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందిస్తూ అమ్మాయిలకు రక్షణ కల్పిస్తున్నారని అందులో భాగంగానే వచ్చిన ఒక చట్టం ఫోక్సో 2012 చట్టమని దీనిపైన కళాశాల అమ్మాయిలకు అవగాహన అవసరమని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కళాశాల విద్యార్థులు వీటిని చక్కగా అవగాహన చేసుకుని చైతన్యవంతులు కావాలన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫోక్సో చట్టం పైన అవగాహన కల్పిస్తూ 2012లో రూపొందించిన ఈ చట్టాన్ని అనుసరించి మహిళ లపట్ల, అమ్మాయిలు పట్ల లైంగిక దాడి వేధింపులు,దాడి చేయడం గాయపరచడం అనేవి నేరమని అది భర్త అయినా సరే వారి ఇష్టానికి వ్యతిరేకంగా అఘాయిత్యాలకు పాల్పడం నేరమే అవుతుందన్నారు. అమ్మాయిలు అబ్బాయిలకి ఎలాంటి అవకాశాలు ఇవ్వకూడదన్నారు. వారికి అవకాశాలు ఇచ్చేదాన్ని బట్టి ప్రమాదాల్లో పడడం జరుగుతున్నదని ఈ విషయం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. మరొక రిసోర్స్ పర్సన్ న్యాయవాది రమ్య శ్రీ మాట్లాడుతూ పోక్సో చట్టం రావడానికి ముందు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు ఉన్నప్పటికీ అలాగే ఈ చట్టం రాకముందు చాలా అఘాయిత్యాలు అమ్మాయిలపై జరిగినప్పటికీ, తమ మీద జరిగిన అఘాయిత్యాల గురించి బయట ప్రపంచానికి చెప్పే అమ్మాయిల శాతం చాలా తక్కువ ఉండడం జరుగుతున్నదని, అందువల్ల భారత ప్రభుత్వం అమ్మాయిల కోసమే ఈ ఫోక్సో చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇది అమ్మాయిలకు రక్షణకు ఒక బలమైన చట్టం. దీనిపైన అవగాహన పెంచుకొని ఎలాంటి సందర్భాల్లో పురుషులు చేసే ఎలాంటి అకృత్యాలకు ఏఏ విధంగా శిక్ష అమలు చేయబడుతుందో తెలుసుకొని చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ గారు చట్టాన్ని గురించి చక్కగా వివరించారు అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్న, జ్యోతిలక్ష్మి బాల్యవాహాలు గురించి మరియు అమ్మాయిలు జాగ్రత్తగా వివరించాల్సిన తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సునీల్ కన్నా, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ జక్కల, అధ్యాపకులు బాల నరసింహులు, బాబు డి నారాయణ, వినోద్ కుమార్, మల్లికార్జున, దొడ్డ నాగప్ప నాగరాజా రెడ్డి, ఏ.ఎస్ విజయ్ కుమార్, ఎం. లక్ష్మీనారాయణ ఎన్ఎస్ ఎన్సిసి క్యాడేట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజానికి అండగా ఉంటా..ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు, జిల్లా: ఏలూరు పార్లమెంటు పరిధిలో క్రైస్తవ సోదరులకు, పాస్టర్లకు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఏలూరు పట్టణంలో గురువారం జరిగిన పాస్టర్ల సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపీ.. కుల మతాలకు అతీతంగా తనను గెలిపించిన ప్రజలకు, తన కోసం ప్రార్థనలు చేసిన పాస్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు శ్మశాన వాటికల కొరత ఉందని కొందరు పాస్టర్లు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్రైస్తవ శ్మశాన వాటికల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని, ఈ ఏడాది చివరినాటికి భూములు గుర్తించి పనులు మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్ కొడాలి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏది కావాలని అడిగినా ఇచ్చే ఎంపీ దొరకటం ఏలూరు ప్రజల అదృష్టమన్నారు. జిల్లాలోని పాస్టర్లనందరినీ కలిపి మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు

## చలి మంటల్లో కాళ్ళు కాలి రోడ్డుపక్కపడిఉన్న యాచకుడికి ముస్లీం సోసైటి చికిత్స

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):



యర్రగొండపాలెం పట్టణంలో ముస్లిం యూత్ సోసైటి సభ్యులు మానవత్వంతో స్పందించి, పట్టణంలో భిక్షాటన చేస్తూ ఇటివల చలిమంట కాచుకుంటు ప్రమాదవశాత్తు కాళ్ళు వళ్ళు కాలి అనారోగ్యానికి గురై గత కొన్ని రోజుల నుంచి బస్టాండ్ సెంటర్ లోని డివైడర్లపై పడియున్న అనాద యాచకుడి పరిస్థితి చలించి పంచాయితీ కార్మీకుల సహాయంతో సపర్యలు చేసీ ఆ యాచకుడికి వైద్యం చేయించారు. గురువారం సోసైటీ అధ్యక్షులు డా. ఇస్మాయిల్ సహాయంతో యాచకుడికి హెయిర్కటింగ్, స్నానం చేయించి కొత్త దుస్తులు తొడిగి చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు , మతిస్థిమితం లేని యాచకుడికి సపర్యలు చేసి, ఆసుపత్రికి తరలించడంపట్ల పట్టణంలో స్వచ్ఛంద సంస్థకు చెందిన పలువురు డా.ఇస్మాయిల్ ను అభినందించారు .

## మంత్రాలయంలో ప్రత్యేక పూజలు, విరాళాలు

మంత్రాలయం, మండలం రిపోర్టర్ -రవి (శుభోదయం న్యూస్):



ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందా వనం వద్ద భక్తి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు శ్రీ వై. సీతారామిరెడ్డి గ్రామ దేవత మంచాలమ్మ తల్లికి, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అదే సందర్భంగా, తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన శ్రీ కృష్ణమూర్తి మఠంలో నిత్య దీపారాధనకు అవసరమైన పాత్రను విరాళంగా అందజేశారు. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి వారు, వై. సీతారామిరెడ్డి కలిసి పూజలు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దాతకు, శ్రీ సీతారామిరెడ్డి గారికి శాలువలతో సన్మానించారు.

## ఎస్టీయు 2026 డైరీ ఆవిష్కరణ

మంత్రాలయం మండలం, రిపోర్టర్ -రవి. (శుభోదయం న్యూస్):



రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) రూపొందించిన 2026 ఉపాధ్యాయ డైరీని మంత్రాలయం మండల విద్యాధికారి శ్రీ రాఘన్న గారు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు.మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు పాల్గొన్నారు. డైరీని ఆవిష్కరిస్తూ ఎంఈఓ రాఘన్న మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు పేద పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణను అందించాలి. వృత్తి పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉండాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ రామచంద్ర, జిల్లా కౌన్సిలర్ బసవరాజు, మండల అధ్యక్షుడు చిన్న తిమ్మన్న, ప్రధాన కార్యదర్శి వీరేష్, సీనియర్ నాయకులు యు. వీరేష్, సులేమాన్, మల్లికార్జున తో పాటు నూతన డీఎస్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఎన్నికల వెంటనే నిర్వహించాలి





**జేఏసీ సభ్యుల ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభం**

**ఏడేళ్ల కాలంగా ప్రెస్ క్లబ్ ఆర్థిక వ్యవహారాలపై విచారణ జరపాలి**

రాజమహేంద్రవరం,జిల్లా ప్రతినిధి - రాజేశ్వరరావు

(శుభోదయం న్యూస్):

గత ఏడు సంవత్సరాల కాలంగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించకుండా కొంత మంది అవలంబిస్తున్న నిరంకుశ వైఖరి వ్యతిరేకంగా, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ సభ్యత్వ నమోదు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టాలని, ఏడేళ్ల కాలంగా ప్రెస్ క్లబ్ ఆర్థిక వ్యవహారాలపై విచారణ జరపాలని కోరుతూ జేఏసీ సభ్యులు రీలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. గురువారం గణేష్ చౌక్ లో ఉన్న రాజమండ్రి ప్రెస్ క్లబ్ వద్ద స్థానిక 32 వ వార్డు కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి దీక్షలు చేపట్టిన సభ్యులకు పూలదండలు వేసి దీక్షలు ప్రారంభించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ చైర్మన్, గన్ని కృష్ణ దీక్ష శిబిరం వద్ద కు వచ్చి మద్దతు తెలిపారు. బీసీ సంక్షేమ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు లబ్ధిక మల్లేష్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఎన్నికలు త్వరలో నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు దీక్షా శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ ప్రెస్ క్లబ్ కార్యదర్శి నామాబత్తుల రాంబాబు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యవర్గం నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు న్యాయబద్ధంగా నిర్వహించాలని, ఏడేళ్లుగా ప్రెస్ క్లబ్ కు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలపై విచారణ జరపాలని కోరారు. అర్హులైన విలేకరులకు సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. మొదటి రోజు దీక్షలో జేఏసీ చైర్మన్ చేబోలు రాజు, కన్వీనర్ డి.ఏ. లింకన్, వైస్ చైర్మన్ ఎం. సోమరాజు, వి. రవికుమార్, డి. విశాలాక్షి, పి. రామమూర్తి, పి. వెంకటేష్,కూడెల్లి రత్నం కిషోర్, రాఘవేంద్ర, ఎన్. సాయిరాం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మెంబర్ రాఘవేంద్రరావు, రమేష్, గిరీష్, సాయిరాం,పి. మహేష్, నాగరాజు, యాకోబు, మై టీవీ సాయి, వీరబాబు, నజీర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలు

బద్వేల్ నియోజకవర్గం

రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హై స్కూల్ నందు. ఉదయం 9 కి ప్రారంభమవుతాయని బద్వేలు అఖిలభారత రెడ్డి సంఘం వారు తెలిపారు బద్వేలు వారు నిర్వహించే వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ పోటీలలో నియోజకవర్గ వ్యాప్తంగా పాల్గొనవచ్చునని వాలీబాల్ పోటీల్లో పాల్గొనే టీమ్ లు 500 ఎంట్రీ రుసుము చెల్లించవలచి ఉంటుందని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు ఈ ఓపెన్ టోర్నమెంట్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే టీమ్ లు వారి యొక్క టీం పేరు ఊరు నమోదు చేసుకోవాలని అదేవిధంగా విజేతలైన వారికి ప్రధమ, ద్వితీయ,తృతీయ బహుమతులు, నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా. ఈ పోటీలలో పాల్గొనే యువకులు జనవరి 10 తేదీ లోపల ఈ ఫోన్ నెంబర్ 7013244794 కు ఫోన్ ఫోన్ చేచి మీ యొక్క టీం పేరు, ఊరు నమోదు చేసుకోవాలని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తుమ్మలూరు సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షుడు బిజి వేముల రమణారెడ్డి పాల్గొన్నారు...

# గూడూరులో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు

(శుభోదయం న్యూస్):



గూడూరు లోని అరుంధతి వాడలో జనవరి 8వ తేదీ ఉదయం డీఎస్పీ గీతా కుమారి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినారు ఇందులో 600 గృహాలను తనిఖీ చేయగా సరైన పత్రాలు లేని 14 వాహనాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్పి గీతా కుమారి మాట్లాడుతూ క్రొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తూ నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వవలెనని కోరినారు. పాత నేరస్తులు క్రమశిక్షణతో ఉండాలని కోరినారు. మద్యం సేవించి ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షిస్తానని తెలియజేసినారు. ఈ తనిఖీల్లో సీఐ శేఖర్ బాబు శ్రీనివాసులు, ఎస్ఐ మనోజ్ కుమార్,సురేష్ బాబు మరియు పోలీసులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి







**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**38వ డివిజన్ ఇన్చార్జి బుడ్డిగి రవిని అభినందనలు**

రాజమహేంద్రవరం,జిల్లా ప్రతినిధి - రాజేశ్వరరావు


(శుభోదయం న్యూస్):

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు 6వ రోజు ఉత్సాహంగా జరిగాయి. 32, 33, 34, 35, 36, 38, 49 డివిజన్లలో జరిగిన ఈ ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి 38వ డివిజన్లో టీడీపీ ఇంచార్జ్ బుడ్డిగ రవి ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని రంగవల్లులను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు అత్యంత ఉత్సాహంగా వేసిన ముగ్గులు పండుగ శోభను రెట్టింపు చేశాయని కొనియాడారు. బుడ్డగ రవి, బుడ్డిగ గోపాల కృష్ణమూర్తి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అద్భుతంగా నిర్వహించారని ప్రశంసించారు. సంక్రాంతి సంబరాలలో విజేతలగా నిలిచిన వారికి బహుమతులను జనవరి 10న పుష్కర్ ఘాట్‌లో అందజేస్తామన్నారు.మొదటి బహుమతి డబుల్ కాట్ మంచం (పరుపు, దిండ్లుతో కలిపి), రెండవ బహుమతి త్రీ సీటర్ సోఫా సెట్, మూడవ బహుమతి వార్డ్ రోబ్ (బట్టల బీరువా), 4వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్, 5వ బహుమతిగా రెండు చెఎర్లు ఇస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రకటించారు. గత వైసిపి పాలనలో నగరంలో జరిగింది కేవలం సుందరీకరణం మాత్రమేనని అది అభివృద్ధి ఏ మాత్రం కాదని పేర్కొన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో ప్రజామోదయోగ్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, పార్కులు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైఎస్ఆర్సీపీ న్యాయ విభాగంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎం.కె. గురురాజ రావు

మంత్రాలయం మండలం,

రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగంలో రాష్ట్ర స్థాయి సంయుక్త కార్యదర్శిగా మంత్రాలయం నియోజకవర్గా నికి చెందిన ఎం.కె. గురురాజ రావు నియమితులయ్యారు. ఈ నియామకాన్ని గురురాజ రావు గౌరవంగా భావిస్తూ, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.మాలపల్లి గ్రామాని కి చెందిన గురురాజ రావు పార్టీ స్థాపన నాటి నుండి నిస్వార్థ సేవలు అందిస్తూ, ముఖ్యంగా న్యాయ విభాగం లో పార్టీ అంశాలపై అంకిత భావంతో కృషి చేశారు. పార్టీ అభిప్రాయాలను మీడియా ద్వారా ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకొచ్చి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన తన సేవలను పార్టీ గుర్తించడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన తెలిపారు.ఈ అవకాశం కల్పించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, పార్టీ నేతలు వై. ప్రదీప్ రెడ్డి, వై. ధరణి రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత.

సిద్ధవటం మండల,

విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి నియోజక వర్గ సమన్వయకర్త పోలిరెడ్డి తెలిపారు మండలంలోని భాకరాపేట గ్రామం లోని ఎన్టీఆర్ ప్లే గ్రౌండ్ లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాచుపల్లి, కడప జట్టు ఆడుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువతను ప్రోత్సహిస్తున్నాడని తెలిపారు టిడిపి మండల మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి, పోలి సుబ్బారెడ్డి రూ, 1,16,000 రెండవ బహుమతి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, రూ, 50,116, మూడవ బహుమతి, డాక్టర్ మురళి, రూ 15116 అందించడం జరుగుతుందని ఈ క్రికెట్ క్రీడా ఉత్సవాలు పది రోజు వరకు కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త పోలి సుబ్బారెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉపసర్పంచ్ ప్రతినిధి, నరసింహారెడ్డి డాక్టర్ మురళి, గ్రామస్తులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ చించారనిపోలీసులకు ఫిర్యాదు






బిట్రగుంట(శుభోదయం న్యూస్):

బోగోలు మేజరు పంచాయితీ కప్పరాళ్ళ తిప్ప జాతీయ రహదారి కూడలిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తమ పార్టీ నాయకుల ఫ్లెక్సీ ని చించి వేశారని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎజ్కేలు, క్రాంతి, మనోహర్, రవి బిట్రగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యుడు బీదరవిచంద్ర, పార్లమెంటు సభ్యుడు బీద మస్తాన్ రావు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని, స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమ నాయకుల ఫ్లెక్సీలను చించి వేశారని, ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్న వ్యక్తులనువెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# మీ భూమి - మీ హక్కు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

**నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

సిద్ధవటం మండల,

విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మీ భూమి...మీ హక్కు ఇది రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా అని,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా... లేదా అనే విషయాన్ని రైతులే స్వయంగా తెలుసుకోవచ్చు అని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.గురువారం నాడు సిద్ధవటం మండలం ఎస్.రాజంపేట గ్రామం నందు పర్యటిస్తూ మండల తాసిల్దార్ గారితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పార్ల రమణయ్య యాదవ్, పార్ల శ్రీనివాసులు యాదవ్,టీడీపీ సీనియర్ కార్యకర్త ఓబీనేని శ్రీనివాసులు యాదవ్, సుధాకర్, ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఏపీలోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు

**న్యాయవాదులు పరుగో పరుగు..**
**ఉత్తుత్తేనని తేల్చిన బాంబు స్క్వాడ్ బృందం..**

ఏపీ బ్యూరో ఇంచార్జ్ - ఉమాశంకర్ శర్మ
(శుభోదయం న్యూస్) :-

అన్నమయ్య జిల్లా -:- ఏపీలోని మూడు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. చిత్తూరు, అనంతపురం, ఏలూరు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. చిత్తూరు కోర్టు ఆవరణలో ఉన్న కారులో బాంబు పెట్టినట్లు ఆగంతకుల నుంచి ఈ-మెయిల్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే కోర్టులో ఉన్నవారిని సిబ్బందిని ఖాళీచేయించి బయటకు పంపారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్లతో కోర్టు కాంప్లెక్స్ లో తనిఖీలు చేపట్టారు. అలాగే ఆ మెయిల్ ఎవరు పంపారు. దీనివెనుక ఆగంతకుల ఉద్దేశ్యమేంటన్న దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మరో వైపు అనంతపురం కోర్టుకు కూడా బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. కోర్టులో ఆత్మాహుతి దాడి జరుగుతుందని అగంతకుడు కాల్ చేశాడు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అప్రమత్తమయ్యారు. దీంతో కోర్టు కాంప్లెక్స్ లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ఇతరులను బయటకు పంపి తనిఖీలు చేపట్టారు. ఆ కాల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు చేశారన్న వివరాలను తెలుసుకునే పనిలో ఉన్నారు. ఏలూరు కోర్టులో కూడా బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో తనిఖీలు కొనసాగుతున్నాయి.

**ఏలూరు కోర్టు కాంప్లెక్స్ కు బాంబు బెదిరింపు ..**

అటు ఏలూరు కోర్టు కాంప్లెక్స్ కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు తేలింది. మధ్యాహ్నం 1:35 గంటలకు మెయిల్ రావడంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు కోర్టు కాంప్లెక్స్ కు చేరుకొని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే బాంబు స్క్వాడ్ కు సమాచారం అందించారు. కోర్టులో ఉన్న న్యాయాధికారులు, సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు అందరినీ పోలీసులు బయటకు పంపించేశారు.

**అనంతపురం జిల్లా కోర్టు పరిసరాల్లో ఉద్రిక్తత..**

బాంబు బెదిరింపు మెయిల్స్ పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మెయిల్ ఎవరు పంపారు. ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నారు. మరో వైపు ఈ ఘటనతో అనంతపురం జిల్లా కోర్టు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసుల తనిఖీలు పూర్తయ్యే వరకు కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

**ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని కోర్టులకు బెదిరింపులు..**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కోర్టులకు వచ్చిన బాంబు బెదిరింపు కలవరం పెట్టింది. ఈ మేరకు గుర్తుతెలియని వ్యక్తులు ఏకంగా జిల్లా జడ్జికే మెయిల్ పెట్టాడు. దాంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన యంత్రాంగం కోర్టు ప్రాంగణంలో బాంబ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. కోర్టులో బాంబు పెట్టారనే బెదిరింపుతో అక్కడ ఉన్న న్యాయవాదులు పరుగులు తీశారు. మరోవైపు చిత్తూరు జిల్లాలోని మిగిలిన కోర్టుల్లోనూ తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు బెదిరింపు ఎక్కడ నుంచి వచ్చింది అనే దానిపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.

**మదనపల్లె కోర్టుకు బాంబు బెదిరింపు..!**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి కోర్టు ఆవరణలో పోలీసులు, బాంబు స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు చేపట్టారు. మదనపల్లె కోర్టు లో బాంబు పెట్టినట్లు గుర్తు



తెలియని వ్యక్తుల నుంచి సమాచారం అందడంతో కోర్టు పరిసరాలను ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ మహేంద్ర సూచనల మేరకు సీఐ లు రవి నాయక్, కళా వెంకటరమణ, ఎస్ఐ లు సిబ్బందితో వచ్చి, లాయర్లను బయటకు పంపించేశారు. కోర్టు ఆవరణలో పోలీసులు, బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. హై అలెర్ట్ ను ప్రకటించడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

**విశాఖ జిల్లా కోర్టుకు..**

కాగా బాంబు మెయిల్స్ పై అలెర్ట్ అయిన పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా కోర్టు, మెజిస్ట్రేట్ న్యాయస్థానాల్లో తనిఖీలు చేపట్టిన బాంబు స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎక్కడ కూడా బాంబు ఆనవాళ్లు లేవని కావాలనే గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించారని పోలీసుల నిర్ధారించారు. విశాఖ జిల్లా కోర్టుకు సైతం బాంబు బెదిరింపు వచ్చినట్లు చెబుతున్నారు. ఓ అగంతకుడు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు దిగాడు. తనిఖీల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లేవని బాంబ్ స్క్వాడ్ నిర్ధారించడంతో కోర్టు సిబ్బంది, లాయర్లు ఊపిరిపీల్చుకున్నారు..

# మైనింగ్ కోసం భారీ బందోబస్త్ నడుమ ప్రజాభిప్రాయ సేకరణ

**ఎక్కువ మెజార్టీ ప్రజలు మైనింగ్ వద్దంటు నినాదాలు**

నెల్లూరు జిల్లా, స్టేట్ బ్యూరో కృష్ణమోహన్
(శుభోదయం న్యూస్):

మైనింగ్ వల్ల చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల, ఆరోగ్య భద్రతకు ముప్పుదరాసాభాసగా ప్రజాభిప్రాయ సేకరణ,ససేమిరా అంటున్న పలువురు గ్రామస్తులు 6 కోట్ల 55 లక్షల రూపాయలతో ఎంఎస్ గూడూరు మినరల్స్ ఆధ్వర్యంలో మైనింగ్ ఏర్పాటు నెల్లూరు జిల్లా మండలకేంద్రమైన సైదాపురంలోని గద్దలతిప్ప లోగల 793 సర్వే నెంబర్ లోని 10.117 హెక్టార్ల ప్రభుత్వ భూమినియమ్. యస్.గూడూరు మినరల్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపిని వారికీ మైనింగ్ కోసం లీజుక్రింద కేటాయించేందుకు గాను గురువారం నాడు,జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అధికారులు కలసి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ యమ్. వెంకటేశ్వర్లు,ముఖ్యతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, సైదాపురం లో ఉన్నటువంటి సర్వేనెంబర్ 793 లో గల 10.





117 హెక్టార్ల ప్రభుత్వ భూమిని మైనింగ్ కోసం, నేడు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో 6.55 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న యమ్.యస్ గూడూరు మినరల్స్ ప్రయివేట్ లిమిటెడ్ నందు, సంవత్సరమునకు గాను 10305 టన్నుల మైకా, మరియు 1,03051 టన్నుల క్వార్ట్జ్, పల్సపర్ 37098 టన్నులు త్రవ్వకాలు జరుపుకొనుటకు నేడు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు,దీనికిగాను చుట్టుపక్కల ఉన్న గ్రామాలప్రజలను అదేవిదంగా రాజకీయనాయకులను, ఆయా గ్రామాల పెద్దలను పిలిచి, వారి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు.ఈ ప్రతిపాదనను పర్యావరణ మంత్రిత్వ శాఖకుఅదేవిదంగా మైనింగ్ శాఖకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇందులో కొంతమంది ఇక్కడ మైనింగ్ పెట్టడానికి వీల్లేదని, మరి కొంతమంది మైనింగ్ పెట్టడానికి అంగీకారాన్ని తెలియజేశారని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో, సైదాపురం మండల తాసిల్దారు సుభద్ర, సైదాపురం ఎస్ఐ క్రాంతికుమార్, పర్యావరణ శాఖ జిల్లా అధికారులు, అదేవిధంగా రెవెన్యూ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

- కృత్రిమ మేధ ప్రపంచ భవిష్యత్తును శాసించబోతోంది.. ఎంపీ
- ప్రభుత్వ కాలేజీలు, స్కూళ్లలో ఉచితంగాఏ ఐ పాఠాలు.
- మొదటి విడతలో ఏలూరు ప్రభుత్వ కళాశాలలో ఏఐ ల్యాబ్ ప్రారంభించిన ఎంపీ.
- ఏ ఐ ఒక సబ్జెక్టుగా బోధన అవసరమన్న ఎంపీ.- జిల్లా గ్రంథాలయాన్ని డిజిటల్ చేసి అభివృద్ధి చేస్తాం ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్
(శుభోదయం న్యూస్):

ఏలూరు/: జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేయడంతోపాటు విద్యార్థులలో నైపుణ్యాల మెరుగుదలకు ఏ ఐ లాబ్స్ ఏర్పాటుపై దృష్టిపెట్టమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ ను ఎంపీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతోఏ ఐ లాబ్స్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని, మొదటి విడతగా ఏలూరు ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలో ఏ ఐ ల్యాబ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగా మొదటి దశలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏఐ




కంప్యూటర్ ల్యాబ్ ల వల్ల కళాశాల/పాఠశాలల్లో చదువుతున్న సుమారు 3000 మంది విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ సంబంధిత నైపుణ్యం నేర్చుకుని, తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతే కాకుండా అదే కళాశాల/ పాఠశాలలో చదివి, ఏఐ పట్ల ఆసక్తి ఉన్న పూర్వ విద్యార్థులకు కూడా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఏఐ నైపుణ్యాన్ని నేర్పిస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. తాను చదువుకునే సమయంలో కంప్యూటర్ నేర్చుకున్నానని, ఇప్పటి విద్యార్దులు కంప్యూటర్ తో పాటు ఏ ఐ పరిజ్ఞానాన్ని పొందవలసిన అవసరం ఉందన్నారు.ఇదే సందర్భంలో, తన విజ్ఞప్తి మేరకు సీఎస్ఆర్ కింద రెండున్నర కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ ల్యాబు పరికరాలు అందించిన ఓఎన్జీసీ సంస్థకు, తన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపకరించే ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా పనిచేస్తున్న ఓ ఆర్ ఆర్ సి స్వచ్ఛంద సంస్థకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్దులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో మౌలిక సదుపాయాల కొరత ఇబ్బందులను పలువురు విద్యార్దులు, ప్రధాన ఉపాధ్యాయులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెంపునకు మంత్రి నారా లోకేష్ గారు పట్టుదలగా ఉన్నారని, త్వరలోనే ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కాలేజీలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏలూరులోని ప్రధాన గ్రంథాలయాన్ని డిజిటల్ చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు జనసేన ఇన్ చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఓ ఆర్ ఆర్ సి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నేదరుమల్లి జన్మదిన వేడుకలు

వెంకటగిరి నియోజకవర్గం,
ఇంచార్జ్ వి సీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా వెంకటగిరి వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నేదురుమల్లి అభిమానులు ఆధ్వర్యంలో వెంకటగిరిలోని స్థానిక నేదురుమల్లి నివాసం లో గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. నేదురుమల్లి నాయకత్వం వర్ధిల్లాలి.అంటూ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రజల సేవ, వెంకటగిరి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న నేదురుమల్లి సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు స్థానిక త్రిభుని సెంటర్ ఎన్ జే ఆర్ విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు చేతుల మీదుగా ప్రజలకు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న వారందరూ హర్షం వ్యక్తం చేశారు.

## రూ.1.80 కోట్లతో 5 అరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన

ఆలమూరు మండల,
రిపోర్టర్-శివరాం(శుభోదయం న్యూస్):



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లె ప్రగతిని పెంపొందించేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నర్సిపూడి, పెనికేరు, కలవచర్ల, పినపళ్ళ, చింతలూరు గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. పల్లెల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత దగ్గర చేసేందుకు మొత్తం రూ.1.80 కోట్లతో ఐదు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టి పూర్తి చేయనున్నట్లుగా అయన తెలిపారు. ఇక్కడ ఒక్కొక్క ఆరోగ్య కేంద్రాన్ని రూ. 36 లక్షలు వెచ్చించి అధునాతనంగా నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. వైసీపీ హయాంలో అభివృద్ధి లేమితో ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొనే వారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రహదారులు, డ్రైనేజీలు మొదలైన శాశ్వత సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందన్నారు. తాజాగా గ్రామాల్లో వైద్యారోగ్య సేవలు మెరుగుదలకు, అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాజు,మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, ఈదల చినబాబు,నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, వైట్ల గంగరాజు, సర్పంచులు సంగీత సుభాష్, మార్గాని కరుణ ఏసు, చిన్నావతి జార్జిబాబు, కండిబట్ల శ్రీను, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ కుమార్,నల్లా వెంకటేశ్వరరావు, మేకా రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఈదల నల్లబాబు,వక్కపట్ల లక్ష్మణరావు, ముప్పరి వెరియ్య కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్బీపీ అగ్రహారంలో పాస్‌బుక్ పంపిణీ కార్యక్రమం

అనకాపల్లి జిల్లా, ప్రతినిధి కిల్లి నాగరాజు (శుభోదయం న్యూస్):



అనకాపల్లి జిల్లా ఎల్బీపీ అగ్రహారం గ్రామంలో పాస్‌బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తామరణ సింహాద్రి అప్పన్న (దాసు) ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పాస్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సాయం రాజశేఖర్, ఆర్.ఐ., వీఆర్వో సుధాకర్, ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వేన్ బోల్తా

ఆలమూరు,మండలం రిపోర్టర్- శివరాం(శుభోదయం న్యూస్);



216 ఏ జాతీయ రహదారిలోని జొన్నాడ గౌతమీ గోదావరి ఏటిగట్టు జంక్షన్ వద్ద రెండు వేన్ లు ఢీకొన్న సంఘటనలో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. స్థానికుల కథనం ప్రకారం తణుకు నుంచి రాజమహేంద్రవరానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ లోడుతో వెళుతున్న వేన్ ను వెనుక నుంచి నిత్యావసరాల లోడుతో వస్తున్న మరొక వేన్ ఢీకొంది. ఈప్రమాదంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ లోడుతో వెళుతున్న వేన్ రహదారిపై బోల్తా పడటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఆలమూరు ఎస్సై జి.నరేష్ నేతృత్వంలో హైవే పోలీస్ సాయికుమార్, హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఈమేరకు ఎస్సై నరేష్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.